# ప్రేమసహాయం

గన్నిశెట్టి వెంకటేశ్వరరావు

*ప్రేమవ్యవహారం సఫలం కావడం రాయబారిమీద ఆధారపడి ఉంటుంది. అందుకు నమ్మకం ముఖ్యం. కంచే చేనుమేయడానికి ప్రయత్నిస్తే?*

**ఇరవై** ఆరోసారి మా విఠల్శ్రీ ప్రేమలో పడ్డాడు. ఈసారి కొంచెం "స్ట్రాంగు"గానే పడ్డాడని నేను సైతం ఒప్పుకున్నాను.

ఒప్పుకోక చస్తానా!

బెత్తెడెత్తున మాసిన గడ్డంతో, చీకివేసిన తాటిగింజలాంటి తలకట్టుతో, కళ్ళు పీక్కుపోయి, పళ్ళు ముందుకు వచ్చి, రేలంగిలాఉండే మనిషి రమణారెడ్డిలాగై పోయి, మిట్టమధ్యాహ్నం మండు టెండలో ముప్పాతికమైలు దూరాన ఉన్న నా గదికి నడిచే శవంలా వచ్చి, కళ్ళల్లో నీళ్ళు నింపుకుని దీనంగా నా ఎదుట నిలబడ్డవాడిని చూశాక కూడా ఒప్పుకోకపోతే మరీ దారుణమనిపించుకోదూ! నాలో మానవత్వం తాలూకు ఆఖరిబొట్టుకూడా ఇంకిపోయిందని వాడు, వాడిలాంటి ప్రేమోపాసకులు, నన్ను నిలువునా కడిగేసి, నాముఖాన దుమ్మెత్తి పోయరూ!

వాడిని చూడగానే నాకు నిజమైన జాలి లాంటిదేదో కలిగిన మాట నిజం. గబిమని కూజాలో చల్లటినీరు రెండు పెద్ద సైజు గాజు గ్లాసులనిండా నింపి వాడి కందించాను. వాడు ఆ రెండు గ్లాసులూ ఒక్కగుక్కలో తాగేశాడు.

"ఒరే పానకాలూ!" అని తెల్లబోయి చూస్తున్న వాడిని చూచి, నాలుక్కరుచుకొని, "కూర్చోరా విఠలుడూ!" అన్నాను.





గాలితీసిన ట్యూబులా క్రిందికి జారిపోయింది వాడి తాలూకు శరీరం. ప్రక్కనే ఉన్న నా టవలు తీసుకుని ముఖాన్నీ, చేతుల్నీ తుడుచుకున్నాడు. ఆ టవలుకు పట్టిన దుర్గతి చూశాక, నాకు వాడిమీద కొంచెం కోపంలాంటిది కలిగింది. తెల్లగా మల్లెపువ్వల్లే ఉన్న తువ్వాలు, బైరాగులు వేసుకునే అంగరఖా రంగుకు మారిపోతే మంటగా ఉండదూ మనిషయిన వాడికి?

స్నేహధర్మం, అందులోనూ వాడి ప్రస్తుత స్థితి నా కోపాన్ని తొక్కేసినాయి.

"ఏమిట్రా సంగతి?" అనడిగాను క్షణ కాలం వాడికి విశ్రాంతి నిచ్చి. వాడు మాట్లాడ లేదు.

"మళ్ళీ మామూలేనా?" ఈసారీ జవాబివ్వ లేదు. వాడు ఇచ్చే స్థితిలోకూడా లేడని గ్రహించిన మీదట గొంతు సవరించుకొని మొదలెట్టాను.

"చూడు భాయీ!"

ఏమిటన్నట్లు చూశాడు.

"నువ్వు ప్రతి ఆడదానికోసం, అనవసరంగా, విలువయిన నీ హృదయాన్ని ఇలా పారేసుకుంటూ ఉండటం, నాకెందుకో నచ్చటం లేదురా! ఇదేమంత ఆరోగ్యకరం కాకపోగా హానికరంకూడాను!"

# ప్రేమ సహాయం

అన్నాను.

వాడు వైరాగ్యపు చిరునవ్వొకటి పెదాల మీద క్షణంలో సగం కాలం నిలిపి, గట్టిగా నిట్టూర్చాడు, 'పిచ్చివెధవా! నీకేం తెలుసురా!' అనే ధోరణిలో.

అర నిమిషంసేపు గంభీరమయిన నిశ్శబ్దం నిలిచింది నాగదిలో.

"సరే, ఇంతకీ ఈసారి నీ హృదయం ఎవరి దగ్గర పారేసుకున్నావు?" అని అడిగాను.

నామాట వినిపించుకున్నాడో లేదో తెలియదుగానీ, "నాలుగవుల పొయిగాల నీరాజన మిచ్చిపో— ఓ ప్రియతమా! నా ప్రియ హృదయమా!" అని మూలగటం మొదలుపెట్టాడు. మూలిగీ మూలిగీ కళ్ళవెంట అశ్రుధారలు ప్రవహింప జేస్తున్న వాడిని చూసేసరికి నాకూ దుఃఖం పొర్లుకు వచ్చింది.

"నిశలాయ్!" అన్నాను వణుకుతున్న గొంతుకతో. జాలిగా నావైపు చూచాడు.

"మానయ్యకి కబురు పెట్టనట్రా?"అనడిగాను.

'వద్దు' అన్నట్టుగా తల అడ్డంతిప్పాడు.

"నీ పరిస్థితి చూస్తుంటే నాకు గుండెలు బేజారవుతూంటే — ఎలా రా?" అన్నాను.

నవ్వాడు. బిగ్గరగా ఇల్లు కప్పెగిరి పొయ్యేలా నవ్వాడు. మా ప్రక్క ఇంటి కామాక్షి మూడేళ్ళ పాప ఉలిక్కిపడి, కెవ్వుమంది ఆ నవ్వుకు!

"వీడికి నూటికి నూరుపాళ్ళ పిచ్చే!" అనుకున్నాను. అమాటే పైకి అనేశాను.

"నేస్తం!" అన్నాడు నవ్వాపి, గంభీరముద్ర దాల్చి.

"ఆ, ఆఁ "అన్నాను ఆదుర్దాగా!

"మాధురీ!" అన్నాడు, శూన్యాన్ని చూస్తూ.

నాకు చెమటలు పట్టేశాయి. "అయితే నేను కాదన్నమాట నేస్తాన్ని!"

"నీ నీలికనుల......" ఏమిటో అంటున్నాడు వాడు.

ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులోకి వంచి, "ఒరే నాన్నా! ప్రాణం పైత్యాన పడినట్టుంది గాని, ముందీ ఔషధం సేవించరా!" అన్నాను గ్లాసు వాడి ముందు పెడుతూ.

గ్లాసు చేతి కందుకుని, దేవదాసు పోజుపెట్టి క్షణంసేపు కాఫీవంక చూశాడు. "తాగరా, నాన్నా, తాగు" అన్నాను.

సన్నగా నవ్వాడు. నేనూ నవ్వాను కొంచెం వెకిలిగా.

"తాగు. మా బాబుగదూ, కాఫీ తాగు. వసంత విహార్‌లోని కాఫీయేలే! తాగు తమ్ముడూ!" అన్నాను, గడ్డం పట్టుకుని బుజ్జగిస్తూ.

తాగాడు. కాఫీలా కాదు. మజ్జిగలా గటగట తాగాడు.

సిగరెట్ తీసి వాడి పెదాల మధ్య ఉంచి, అగ్ని ముట్టించాను. దైలింజనులా గుప్పుగుప్పు మనిపించాడు. నేనూ ఒకటి అంటించాను.

"వెంకూ!"అన్నాడుసిగరెట్ అవతలపారేస్తూ.

నాకు పోయిన ప్రాణం తిరిగివచ్చినట్టు,పోస్టు మన్ మనిఆర్డరు తెచ్చినట్టు అనిపించింది.

"తమ్ముడూ!" అన్నాను సంతోషంతో.

"చస్తే ఏంరా?" అన్నాడు తీవ్రంగా నావంక చూస్తూ.

హడలిపొయ్యాను. వచ్చినసంతోషం తిరిగి జారిపోయింది.

"ఎవరిసంగతి?" అన్నాను.

"చస్తే ఏం?" అన్నాడు తిరిగి.

"అవును. 'చస్తే ఏం?' ఆత్రేయగారి నాటిక ఆడదామంటావా?" అనడిగాను.

"నా మాధురి నాకు లభించనప్పుడు చస్తే ఏంరా?" అన్నాడు పొంగివస్తున్న దుఃఖాన్ని ఆపుకునే ప్రయత్నం చేస్తూ.

"ఓహో! అదా?" బరువుగా శ్వాస లాగి వదిలాను. "ఒరే బుద్ధీ! అసలు సంగతేమిటో చెప్పి చావరా నన్ను చంపక! ఇంతకీ ఆ మాధురి ఎవరు? అసలు మనిషి లేక నీ ఊహాసుందరి రా? ఆమె నీ హృదయాన్ని ఎప్పుడు, ఎక్కడ, ఎలా తస్కరం చేసుకుంది? తదాది జరిగిన కథ ఏమిటి? వగైరా వివరాలన్నీ నాచెవిన పడేయ్యావా నీకు పుణ్యముంటుంది" అని అడిగాను.

ఖచ్చితంగా ముప్ఫయిరెండు నిమిషాల కాలం నాతో ప్రతిమాలించుకుని, బామాలించుకుని, అప్పుడు బయటపెట్టాడు నిరలశ్రీ తన ఇరవయ్యారో ప్రబంధ నాయికను గురించిన వివరాలు లేక తన ఇరవయ్యారవ ప్రణయగాధ.

అది, ఇది.

మాధురి, వాడి సంప చివరున్న మృత్యుంజయరావు ప్లీడరుగారి మున్ముల కూతురు. ఆమె మెడిసిన్ చదువుతూవుంది. సెలవుల్లో ఇంటికి వచ్చింది. వచ్చీరాగానే, అంటే జట్కా దిగుతూనే ఆ దారిన వెడుతున్న మావాడి హృదయాన్ని గభాల్న గుంజుకుని ఇంట్లోకి తుర్రుమంది. ఇది జరిగి ఇవ్వాల్టికి పదిహేనో రోజు, క్యాలండరు లెక్కప్రకారం. కాని మావాడికి పదిహేను బ్రహ్మకల్పాలు. ఇంతవరకూ మావాడి హృదయానికి సంబంధించిన రాజీ ప్రతిపాదన అవతలపైపు నుండి ఏమీ లేకపోవటంతో నా డీస్థితికి రావటం జరిగిందిట!

"అరి నాయనమ్మో!" అన్నాను అంతా విన్నాక.

"అంటే?" అని అడిగాడు.

"అంటే లేదు, గింటే లేదు. ఇంత అనుభవం ఉండికూడా ఇలా దిగులుపడితే ఎలారా? నీహృదయం ఎన్నిసార్లు పోలేదు? ఎన్నిసార్లు తిరిగి రాలేదు? ఈమాత్రపు దానికి ఇలా పిచ్చెక్కిపోతే ఎలారా?" అన్నాను వాడి మొహాన చెమటను నా తువ్వాలుతో తుడుస్తూ. "నామాట విని ఒకవారం ఇంటికెళ్లరా. నీహృదయం నీదగ్గరకే పరుగెత్తుకు వస్తుంది" అని హితవు చెప్పాను.

"వెంకూ!" అన్నాడు ఏడుపు గొంతుకతో.

"ఏమిట్రా?"


"ఈసారి......"


"ఈసారి?"

"నా హృదయం తిరిగి రాదురా!" దాదాపు ఏడ్చాడు.

"ఆఁ ఎన్ని రేపులు విన్నలైనయ్‌లే! దిగులు పడకు. అదే వస్తుంది" అని ధైర్యం చెప్పబోయాను.

(తరువాయి 51 వ పేజీలో)



# ప్రేమ సహాయం

( 8 వ పేజీ తరువాయి)

"నీకు తెలవదురా వెంకూ! మాధురిని దక్కించుకోలేకపోతే బ్రతకను రా!"

"నిజంగానా!"

"త్రికరణశుద్ధిగా, నీసాక్షిగా, మాధురిని ప్రేమిస్తున్నా రా!" అన్నాడు.

"మరయితే, ఆమాట ఆమె ముందే చెప్పక పోయావు? నిన్ను త్రికరణశుద్ధిగా— నువ్వు లేకపోతే చస్తాను—నగయిరా ఆమెకు చెబితే పొయ్యేదిగా!" అన్నాను ఫ్లాస్కులో కాఫీ గ్లాసు లోకి వంచుతూ.

"ఎలా రా. చెప్పటం?" అన్నాడు ఆముదం మొహంపెట్టి.

"ఏం?" అన్నాను గ్లాసు వాడి కందిస్తూ.

"దవడ..... దవడ...."

"దవడ? ఏమైంది?"

"దవడ ఇప్పటికీ అదురుతుంటేను!" అన్నాడు జాలిగా మొహం పెట్టి.

ఐతే... శృంగభంగం అయిందన్నమాట— అనుకున్నాను. "కుడా? ఎడమా?" అంటూ వాడి రెండు చెంపలూ తడివాను.

"కుడే! కాని నాకు కాదురా! అది కొంత నయం" అన్నాడు, నా సిగరెట్ పాకెట్‌లో ఉన్న ఆఖరి సిగరెట్ తన హస్తగతం చేసుకుంటూ.

నాకు తలతిరిగి పోతూంది వాడి ధోరణికి.

"ఎవడి దవడో పగిలేస్తే, నీ దవడకూ, నీకూ ఏం మాయరోగం?" అని కొంచెం కటువుగా అన్నాను.

"ఆ దృశ్యం కళ్లారా చూశాక....."

"నీ పిండాకూడు చూశావుగాని, అవలింతకీ ఆ దవడ తాలూకు మనిషి ఎవడు? ఏ సందర్భంలో, ఎక్కడ వాడి దవడ కాదండన జరిగింది? నగయిరా చెప్పిచావు."

మావాడు తెల్పిన కథ:—

మావాడూ, వాడి హృదయం తీసుకున్న అమ్మాయీ ఉంటున్న వీధిలోనే మరో మజ్నూ ఉన్నాడు. వాడి అసలు నామధేయం ముత్యాలు. అతగా డీమధ్యనే పార్కులో ఒంటరిగా కూచుని ఉన్న మాధురిని కదిలించి, ఆమె కాలి స్లిప్పరు పత్నీవ తెలుసుకోగలిగాడు. చెట్టుచాటునుండి ఆమె సౌందర్యాన్ని తనివిదీరచూచి ఆనందిస్తున్న విశలంగ్రీ ఆ దృశ్యాన్ని చూచి విరుచుకు పడి పోయాడు దవడ గట్టిగా పట్టుకుని. ఒళ్ళు తిప్పేసి ఉంటుందని పార్కులో జనం శైత్యోప చారాలు చేశారు.

ఆదివరకల్లా సందు చూచుకుని ఆమెతో తన హృదయం సంగతి మాట్లాడాలనుకుంటున్న విశలుగాడికి ఆ దెబ్బతో నవనాడులూ క్రుంగి పోయి, గుండెలు జారిపోయి, దిగులెక్కువయ్యి, తిండి సయించక, ప్రాణం నీరసించి, చివరి కీ స్థితికి వచ్చాడు.

కథంతా చెప్పి, "ఏది ఏమైనా మాధురిలేని నా బ్రతుకు వృథాయే రా వెంకూ!" అన్నాడు.

ఎన్నటికీ కాదు అనుకుని "మరి ఆ చండికతో నీలాంటి అర్భకుడు ఏం నెగ్గుకు వస్తాడురా?" అన్నాను.

"ఏమైనా సరే, ఆమె నాది కావాలి రా!"

"ఎలా?"

"అందుకు కాస్త గుండె దమ్ము ఉన్న మనిషి సాయం కావాలి. అందుకే నీవద్దకు వచ్చాను" అన్నాడు.

"నా గుండెకు యోగ్యతాపత్రం ఇస్తున్నందుకు నీకు కృతజ్ఞుడినే. కాని, నా గుండెకు నీ వను కున్నంత బలం లేదురా అబ్బిగా! అదీగాక, ఆడ వాళ్లకు సంబంధించిన వ్యవహారాల్లో అది మరీ బలహీనం!" సిగ్గు విడిచి మాట్లాడివేశాను.

"అంతేనా!" నీరసపడిపోయాడు.

"పోనీ నువ్వే వరాసరి వాళ్ల నాన్నదగ్గరికెళ్లి, 'మీ అమ్మాయిని నేను పెళ్లాడేస్తానండీ!' అనేయకూడదూ?"

"ఛీ! ఛీ! అవతలికి అంటే?" అన్నాడు. "చూడు వెంకూ! నీగుండెనే కాస్త ఉపయోగించాలిరా!" బ్రతిమలాడుతున్న ధోరణిలో అన్నాడు.

"చూడు విశలాయ్! నాదంతా మెదడుకు సంబంధించిన పనేరా. గుండెకాయ అవసరం నాకు ఎన్నడూ కలగలేదు. అంచేత......"

"ఏడిశావులే, నోరుముయ్." అసహ్యంగా అరిచాడు. "అయినా నీలాంటి వెధవని సహాయం అడగట మేమిటి నేను!" అని లేచి నిలబడ్డాడు.


నాకు నవ్వు వచ్చింది.

వెళ్తున్నానని చెప్పనయినా చెప్పకుండా, చరచర నడిచి వెళ్లిపోయాడు తన హృదయాన్ని తిరిగి పొందే మార్గాన్ని అన్వేషిస్తూ. వెళ్లేముందు నా అల్మారాలోని చిల్లర డబ్బులు స్వాధీనం చేసుకుని మరీ వెళ్లాడు.

## 2

ఆరోజు మొదలు మరో పదిరోజుల వరకూ విశలుగాడి జాడ లేదు. నేనూ పని ఒత్తిడివలన వాడిని గురించి దర్యాప్తు చెయ్యలేకపోయాను. అయితే, మధ్య మధ్య వాడేమయ్యాడోనని బెంగ పడుతూనే ఉన్నాను. వాడిని రక్షించమని ఏడు కొండల వాడిని ప్రార్థిస్తూనే ఉన్నాను రోజూ.

సాయంత్రం ఆరున్నర అయి ఉంటుంది. వచ్చేవేడి ఆఫీసునుంచి కొంప జేరుతున్నాను. వాకిట్లో ఒక గ్రహం తిరుగుతున్నది నీటుగా ముస్తాబయి. సెంటువాసన బజారు చివరివరకూ కొడుతున్నది. మసక చీకట్లోకూడా నల్లద్దాల చలవజోడు పెట్టుకున్న ఈ వెధవాయి నా విశలుగాడే అయి ఉంటాడా? అని సందేహిస్తూ దగ్గరకువెళ్లాను. సందేహం లేదు. వాడు మావాడే. వాడివాలకం, వాడి పెదాలమీది చిరునవ్వు నగ్గా చూచాక నాకు వాడిని గురించిన బెంగ తీరి



నౌకరు
చిత్రం—అనుముల శ్రీహరి
(హైదరాబాదు-2)

పోయింది.

"ఎక్కడి కెళ్లావోయ్? గంటనుండీ నీకోసం పడిగాపులు పడి ఉన్నాను" అన్నాను నవ్వూ, కోపం కలిపి.

"ఇప్పటికి నా బెంగ తీరిందిరా బుజ్జీ! తన్నుక చస్తున్నాను నీ గతే మయిందా అని!" గది తాళం తీస్తున్నాను.

"ఏడ్చావుగాని, ముందు ఓ పది రూపాయ లిటివ్వు. తర్వాత వచ్చి మాట్లాడతాను" అన్నాడు.

"అదేమిట్రా! రాకరాక వచ్చావు. విశేషాలు చెప్పకుండా వెళ్తానంటావేం? నువ్వసలు ఈ ప్రపంచంలో ఉన్నావా లేదాఅని నేను దిగులుపడి చస్తుంటేను!" నాను సమాధానంగా పెద్ద నవ్వు నవ్వాడు.

"ఐతే నీ హృదయం..... నీ ప్రేమ...."

"ముందు నువ్వు పదిరూపాయ లిలా యివ్వు. రేపుదయం వచ్చి మాట్లాడతాను. అవతల సినిమా ఆరంభమవుతుంది" అన్నాడు.

"సినిమాకు వెళ్ళతున్నావా?"

"వెళ్ళతున్నాను."

"ఎవ రెవరు? నేనుకూడా రానా?" అన్నాను పర్సు తెరుస్తూ.

"నువ్వెందుకు శకున పక్షిలాగా?" పది రూపాయల నోటు తసీమని గుంజాకుని, "సినిమా వదలగానే ఇటేవస్తా. మేలుకుని ఉండు" అంటూ తుర్రుమన్నాడు.

"అరి ద్రోహిగా! సంగతన్నా చెప్పకుండా పోతావేం రా?" నామాటలు వాడికి వినపడినట్టు లేదు.

'నీ ప్రేమ పాడుగాను— నా పది రూపాయలకు కాళ్లొచ్చినాయి కదరా విశలాయ్!' అనుకుంటూ స్నానాల గదివైపు నడిచాను.

## 3

ఆరాత్రి వాడు వచ్చాడో, చచ్చాడో నాకు తెలియదు. పగలల్లా అలిసి ఉండటంమూలాన మస్తుగా తిని, హాయిగా నిద్రపోయాను.

ఉదయం ఏడింటికి నిద్రలేచే సరికల్లా,

మనవాడు హాజరయ్యాడు.

"ఏం నిద్రోయ్, వెధవ నిద్ర!" అంటూ విసుక్కున్నాడు.

"ఏం! ఏం!! ఎంత దుర్దినంరా! ఉదయాన్నే నీముహం చూట్టమేగాకుండా, నీతో తిట్లు తిన్నాను."

"ఏడ్వాపుగాని, త్వరగా తెములు. కడుపులో దేముడు గోలపెడుతున్నాడు."

"ఏం, కాఫీ తాగలా?"

"నువ్వు లేందే తాగడంచలేదు" అన్నాడు ముసిముసిగా నవ్వుతూ.

"ఓహో! ఏమి టివ్వాళ విశేషం? ఉదయాన్నే నాకు కాఫీ ఆఫర్ చేస్తున్నావు! కొంపతీసి రాత్రి..." అంటూ గబగబ టూత్ బ్రష్ తీశాను.

"సంతోషించాం లే. బిల్లు నీదే. డబ్బు ల్లేవనే ప్రొద్దున్నే నీదగ్గరికి వచ్చాను" అన్నాడు నా పాకెట్ లో సిగరెట్ తీసిముట్టిస్తూ.

"అదేమిటి? రాత్రేగా పది పట్టుకెళ్లావు?" అన్నాను.

"పది ఏమూలకు! ముగ్గురు మనుషులం. రెండు సినిమాలు, కాఫీలు, టిఫిన్లు, టాక్సీ....."

"ముగ్గురా! ఎవ రెవరు?"

"నేనూ, మాధురీ, నా సహాయంగాడు!"

"సహాయంగాడా!? వా డెవడు?" అడిగాను ఆశ్చర్యంగా.

"అంతా చెబుతాన్లే. నువ్వు ముందు కాఫీ పోయించు."

• • •

"ఇంతకీ హృదయం గతి ఏమయింది? మాధురి నిన్ను కటాక్షించిందా?" వసంత విహార్ లో ఓమూల కూచుని ఇడ్లీ తింటున్న విఠల్ గాడి నడిగాను.

"కొద్ది రోజుల్లోనే నీకు శుభవార్త విని పిస్తాను" అన్నాడు.

"అంటే....ఇంతవరకూ ఏమీ శుభం లేదా? మరయితే, ఈ సినిమాలు.... నా పది రూపాయలు...." ఇడ్లీ గొంతుకు అడ్డం పడింది నాకు.

"కొద్ది రోజుల్లోనే మాధురి నా అర్ధాంగి కాబోతూందిరా!" అన్నాడు ఉత్సాహంగా.

"నిజం! నిన్ను పెళ్లాడ్డానికి ఒప్పుకుందా?"

"మా సహాయంగాడిముందు ఒప్పుకుందిట!"

"అదీ.... ... అది సరేగాని, ఇంతకీ ఆ సహాయంగా డెవడు? వాడి కథేమిటి? వివరించుము విఠలా!" అనడిగాను కాఫీ తాగుతూ.

"అలా బయటికెళ్లి ఎక్కడన్నా కూచుందాం" అన్నాడు. కాఫీ, వగయిరాలు పూర్తి చేసుకుని పార్కుకు జేరాం.

పార్కులో ఒకమూల నిద్రగన్నేరు చెట్టు కింద కూర్చుని సహాయంగాడి కథ చెప్పాడు విఠలాయి.

సహాయంగాడి అసలు పేరు మధుమూర్తి. మావాడికి తిరగెయ్యగా తిరగెయ్యగా ఏదో పేజీలో బంధువుగా కనిపిస్తాడు. మాంచి బుర్ర. దానికితోడు మొండి ధైర్యమూను.

# ప్రేమ సహాయం

మద్రాసులో లా చదువుతున్నాడు. వాడు భవిష్యత్తులో మాంచి లాయరు కాగలడని మా వాడి విశ్వాసం. సెలవుల్లో వీడిని ఉద్ధరించ టానికి ఊడిపడ్డాడిక్కడికి.

వచ్చీ రాగానే వీడి వాలకంచూసి బిత్తర పోయాడు. "సంగతేమిట్రా, బాబాయ్?" అనడిగి ఎలాగయితేం బలవంతంగా వీడి కథ విన్నాడు. విని ఇంటి కప్పెగిరిపోయేలా నవ్వాడు. "ఆరి బాబాయ్! నువ్వింత మరీ చవట ననుకో లేదే! ఈమాత్రపుదానికి ఇంత ఇదై పోవాలా? సరే, ఆవిషయమంతా నాకు వదిలేసి నిశ్చింతగా ఉండు. వారం తిరిగేసరికల్లా, ఆ మాధురీదేవి అంతు తేలుస్తాను" అన్నాట్ట.

మావాడికి ఆనందంతో దుఃఖం పొర్లుకు వచ్చింది. "మధూ!" అని వాడిని కౌగలించు కొని గట్టిగా ఏడ్చేశాడు.

వాడు, వీడిని ఓదార్చి, "సాయంత్రం ఆపిల్ల నొకసారి మనకు చూపించు. తర్వాత వ్యవహార మంతా నేను చూచుకుంటాను. ముందు నువ్వు టి. బి. పేషెంట్ అవతారం చాలించి,మామూలు మనిషివికా. నాకు నిద్రవస్తోంది. రాత్రన్నా రైల్లో నిద్రలేదు" అని ముసుగుతన్ని పడు కున్నాట్ట.

విఠలాయికి శుక్రగ్రహంలోకి అడుగుబెట్టి నంత సంతోషం వచ్చింది.

ఆ సాయంత్రం ఇద్దరూకలిసి మాధురి ఇంటి ముందు అరగంట పడిగాపులు పడిఉన్నతర్వాత, ఆదేవి ప్రత్యక్షమయింది. వెంట చెప్పచెల్లెళ్ళు, తమ్ముళ్ణే తీసుకుని పార్కుకు షికారు బయలు దేరిందట.

మిత్రద్వయం ఆమెను వెంబడించారు. ఆరోజుకుమాత్రం దూరాన ఉండే ఆమెను పరిశీలించాడు సహాయంగాడు.

ఆరాత్రి విఠలాయిని పిలిచి, "ఒరే బాబాయ్! ఆ పిల్లను మనం పట్టటం నూటికి నూరు పాళ్లు ఖాయంరా!" అన్నాట్ట. విఠలాయి అమాంతం లుంగచుట్టుకుని వాడి కాళ్లదగ్గర పడ్డాడు.



నిర్వేదం

చిత్రం—పొతూరి ప్రసన్నం (కాండూరు)

"దీనికొక ప్రణాళిక వేశానురా!" అన్నాడు సహాయం.

"ఏమిటది?" ఆదుర్దాగా అడిగాడు విఠలక్ష్మి.

"వేశానుగా! తప్పక సక్సెసవుతాము. కాని..." ఆగాడు సహాయం.

"కాని?"

"కొంచెం పెట్టుబడి జాస్తీగా కావలసి ఉంటుంది."

"ఎంతయినా ఫర్వాలేదు" అన్నాడు విఠల్.

"ప్రధమ దశలో పాతిక రూపాయలు ఖర్చవుతుంది."

మాట్లాడకుండా రెండు పదులు, ఒక ఐదు వాడి చేతికందించాడు విఠలక్ష్మి.

"రేపట్నుంచి మూడు రోజులు వరసగ్గా, నీవు పార్కుకు రాబోకు" అన్నాడు నోట్లు మడిచి జేబులో పెట్టుకుంటూ మధుమూర్తి.

"అదేమిట్రా!" విఠలాయి గొంతు ఏడిచినట్లు పలికుంటుంది బహుశా.

"అదంతేగా! నీ కెందుకు? నేను చెప్పినట్లు చెయ్యి" అన్నాడు సహాయం.

మూడు రోజులూ మధుమూర్తి ఒక్కడే పార్కుకు వెళ్ళేవాడు. విఠలుగాడు మాటినీకి వెళ్తూండేవాడు.

మూడోరోజు రాత్రి "ఏంరా బాబూ, ఏమయింది?" ఆదుర్దాగా అడిగాడు విఠల్, అప్పుడే గదిలో అడుగుపెట్టిన సహాయాన్ని.

"మనం ప్లాను వెయ్యటం, తప్పి పోవటమూనా!" ఠీవిగా పోజుపెట్టాడు.

విఠలాయి గుండె బెత్తెడు పైకి ఎగరాకింది.

"నువ్వు..... నువ్వు.... నిజంగా.... నిజంగా.... ఏమిటో.... చెప్పరేంరా! నీకు..., నాపట్ల ఎంత ... మంచినీళ్లు చెప్పాలు...." గుటగుట గ్లాసుడు మంచినీళ్లు తాగాడు విఠలక్ష్మి.

"తగ్గరా బాబాయ్! ఇప్పుడే ఉన్న సంతోష మంతా కక్కేస్తే ఎలా?" అన్నాడు బూటు విప్పుతూ మధుమూర్తి.

"ఆ ఎంతవరకు వచ్చిందిరా వ్యవహారం?" వాడి ప్రక్కనే మోకాళ్లమీద కూర్చుని అడిగాడు విఠల్.

"రేపు రాత్రికి సినిమా ప్రోగ్రాం. ఫస్ట్ షోకి."

"ఆ!" విసుమనుకునడి పోపోయి తమాయించు కున్నాడు విఠల్.

"ఇంతకీ నన్ను గురించి ఏమంది?" కాస్సేగి అడిగాడు విఠలుడు.

"చాలా మంచివాడు, అమాయకుడు అంది." సిగరెట్ ముట్టిస్తూ చెప్పాడు మధుమూర్తి.

"నిజం! నిజంగా? నా మంచి మాధురి! మావాడు బలేవాడు!?" అంటూ అమాంతం వాడిని కావలించుకుని ముద్దు పెట్టుకున్నాడు.

ఆ రెండో రోజును ఊహించుకుంటూ, కలలుకంటూ నిద్రపోయాడు విఠల్.

4

"బాబాయ్!" ప్రొద్దున్నే నిద్రలేస్తూనే పిలి

చాడు మధుమూర్తి.

"ఆ!" ఉలిక్కిపడి లేచాడు, కలలోంచి విఠల్.

"మనం ప్రథమ దశకు కేటాయించిన పాతిక రూపాయలు అయిపోయాయి. ద్వితీయ దశలో ఓ ఇరవై కావాలి" అన్నాడు.

"ఇ...ర వ య్యా."

"అవును."

"సరే."

సాయంత్రం టిప్‌టాప్‌గా ముస్తాబయి బయలుదేరారు విఠలుడూ, సహాయంగాడూ. తనవద్ద పది రూపాయలే ఉండటం వలన నా జేబులోని పది పుచ్చుకున్నాడు.

సరే, రాత్రి సినిమాలో మాధురికి తొలిసారిగా పరిచయం చేయబడ్డాడు విఠల్రశ్రీ. ఆమె చాలా చక్కగా కలుపుగోలుగా మెలిగింది వీడితో. సినిమాలో మాత్రం మాధురి ప్రక్కన మధుమూర్తి కూర్చున్నాడు. వాళ్ళిద్దరూ సినిమా అయినంతసేపూ ఒకటే గుసగుసలు, నవ్వులు. ఇద్దరూ కలిసి ఆమెను ఇంటికి భద్రంగా చేర్చి గది చేరారు.

"మధూ! ఏమంటోందిరా మాధురి?" అడిగాడు విఠల్ గదిలో.

"ఇంకా ఏమంటానికేముంది?" తేలిగ్గా అన్నాడు మధు.

"అసలు విషయం చెప్పావా?"

"తొందరపడకురా నాన్నా! రేపు మధ్యాహ్నం మనం వాళ్ళింటికి టీకి వెళ్ళాలి. నిద్ర వస్తోంది. పడుకో." ఆవులించాడు మధు.

ఇదిరా అబ్బాయ్ సంగతి—అని ముగించాడు విఠల్రశ్రీ.

"పోనీయ్‌రా పాపం! నీ అదృష్టం అలాగే వుంటే......" అన్నాను.

గర్వంగా నవ్వాడు మావాడు.

"సరే, ఇంకో పదిలా పారేసి సాయంత్రం ఆరు గంటలకు పార్కుకు రా."

"దేనికి?"

"దేని కేమిటి?"

"అదే పది దేనికి? నేను పార్కుకి దేనికి?" అన్నాను.

"పది ఖర్చులకి. నువ్వు మాధుర్ని చూట్టానికి. తీ. వెళ్ళాలి."

"నీ ప్రేమ నా చావుకు వచ్చిందిరా!" అని విసుక్కుంటూ పది వాడి మొహానకొట్టి లేచాను.

"ఏడవకురా పక్షీ! వడ్డీతోసహా ఇస్తాన్లే. వస్తా. టా టా!"

* * *

ఆ సాయంత్రం, అసలు మాధురెవరో ఎలా ఉంటుందో, ఆ సహాయంగాడి వాలకం సంగతేంటో చూద్దామని పార్కుకువెళ్ళాను.

ఈపక్షు లేమూల వాలినాయో చూద్దామని పార్కంతా కలయదిరుగు తున్నాను. ఒకమూల నుండి చప్పట్లు. అటువేపుచూశాను. పళ్ళికిలిస్తూ కూచుని ఉన్నాడు విఠలుగాడు. దగ్గరకు వెళ్ళాను.

"ఇదేంట్రా దౌర్భాగ్యుడా! ఒంటరిగా వున్నావు? మాధురీ... సహాయంగాడూ...."

"ష్!" వారించాడు.

"ఏమిటి నీ తలకాయ్?" చిరాగ్గా అన్నాను.

వేలెత్తి దూరాన ఉన్న బెంచీ చూపించాడు. ఒక జోడు కూర్చున్నారు.

"మాధురీ మధుమూర్తులా?" అన్నాను అటే చూస్తూ.

పళ్ళికిలించాడు.

"మొత్తానికి రతీ మన్మథుల్లా ఉన్నార్రా జోడు!" అన్నాను వాళ్ళవంకే చూస్తూ. నిజంగా ముచ్చటవేసింది వాళ్ళను చూస్తుంటే.

"ఒరేయ్! ఒరేయ్!" విఠలుగాడి గొంతు వణుకుతూ.

తేరుకున్నాను. "సారీ! క్షమించరా బ్రదరూ! అక్కడ కూచుంది నువ్వే అనుకుంటున్నాను. నువ్వు నా ప్రక్కనున్నమాటే మరిచాను. ఏదో ఊహించుకుంటూ అలా అన్నాన్లే! మరేమనుకోకు."

"హిహి! నాకు తెలవదట్రా నీ సంగతి! కవివి! నీ ఊహలు..."

"సరే, ఏడ్చావుగాని, ఇదేమిటి? వాళ్ళక్కడ వదిలి..."

"కూర్చో, చెబుతా."

కూర్చున్నాను.

"ఇవ్వాళ అసలు విషయం తేలుస్తానన్నాడు సహాయం. నన్ను కొంచెం ఎడంగా ఉండమన్నాడు. నా ఎదట మాట్లాడాలంటే మాధురి సిగ్గుపడదూ?"

"నిజం, నిజం!"

వాళ్ళిద్దరూ లేచి వస్తున్నారు.

"సరే నేను వెళ్తా, ఎందుకయినా మంచిది!" అన్నాను.

వాడు వద్దనలేదు. అనడని నాకు తెలుసుగా!

## 5

మరునాడుదయం ఎనిమిదింటికల్లా హాజరయ్యాడు విఠల్‌గాడు దీనంగా. నాకు ఒళ్ళు మండింది వాడి మొహం చూసేసరికి.

"ఏం?" అన్నాను.

"మరి...మరి..." నసిగాడు.

"ప్రేమ ఫెయిలా?" అన్నాను కసిగా.

"కాదురా. మరి..."

"నాదగ్గరిక దమ్మిడీకూడా దొరకదు..." స్నానాల గదివైపు నడుస్తున్నాను.

"ఒరేయ్ వెంకూ!" వెంటబడ్డాడు.

ఆగి మొహంలోనికి తీవ్రంగా చూశాను.

"అదికాదురా నాన్న...మా నాన్న..."

"మీ నాన్నకేం?"

"సీరియస్ స్టార్ట్ ఇమీడియట్‌లీ."

టెలిగ్రాం నాచేతి కిచ్చాడు.

"అరెరె! మరి ఇటు తగలడ్డావేం వెళ్ళక?" అన్నాను.

"వెళ్ళటానికి డబ్బో?"



అన్యోన్యం

చిత్రం—బి. మగుల (కరీంనగరం)

పది రూపాయ లిచ్చాను. "ఎప్పుడు వచ్చింది టెలిగ్రాం?" అడిగాను.

"తెల్లవారేసరికి."

"సరే. వెళ్ళు త్వరగా."

"స్టేషనుకు రావట్రా?"

నాకు సిగ్గేసింది, నేను వస్తాననకపోగా వాడు రమ్మనేసరికి.

"ఉండు. వెళ్దాం."

గబగబ స్నానంచేసి బయలుదేరాను. స్టేషనుకు చేరేసరికి, సహాయంగాడు మావాడి సామాన్లతోసహా అక్కడ కూచుని ఉన్నాడు. నన్ను మధుమూర్తికి పరిచయం చేశాడు మావాడు.

"వీడు నా ప్రాణం...మా స్నేహం..." ఏమిటేమిటో కూశాడు.

వాడు ప్రతిమాటకూ అందంగా నవ్వాడు. వాడి మొహాన మంచి కళ, అందం ఉన్నాయి.

నన్ను ఒక ప్రక్కకు తీసుకెళ్ళి—"నేను వచ్చేవరకూ సహాయంగాడిని కాస్త కనిపెట్టి ఉండరా. వాడికే లోటూ రానివ్వకు. పాపం, నా కోసం చాలా శ్రమపడుతున్నాడు" అని చెప్పాడు విఠల్.

"సరే" అన్నాను.

"పాపం, మాధురి చాలా విచారించిందిరా నీకు వచ్చిన కష్టానికి. స్టేషనుకు రావాలనుకుంది గాని, బావుండదని రాలేదు" అన్నాడు మధుమూర్తి మావాడితో.

వాడు మూరెడు పైకి లేచాడు.

బండి వచ్చింది. విఠల్ ఎక్కాడు. రైలు కదిలేవరకూ నాకు సహాయంగాడిని అప్పగింత పెడుతూనే ఉన్నాడు. రైలు, దానితోపాటే విఠల్‌గాడు వెళ్ళిపోయారు. మధుమూర్తిగాడికి కాఫీ పోయించి, ఓ పది రూపాయలు చేతులో పెట్టాను. వాడు వద్దనలేదు. హాయిగా నవ్వాడు తీసుకుని.

"థాంక్సండీ" అన్నాడు.

"వస్తా. ఏదయినా అవసరం వస్తే గదికి రండి" అని అడ్రసిచ్చి ఆఫీసుకు వెళ్ళిపోయాను.

## 6

విఠల్‌గాడు వెళ్ళాక ఒక వారంవరకూ

ఉత్తరం లేదు. ఆ తర్వాత, ఒక రోజు మధు మూర్తి గదికి వచ్చాడు.

"విఠల్ ఉత్తరం వ్రాశాడండి" అన్నాడు ఉత్తరం నాచేతికిస్తూ. దానిలో సారాంశం.

ఇక్కడినుంచి ఎవరో వాళ్ల నాన్నకు. వాడు చెడిపోతున్నాడనీ, వెంటనే ఇంటికి పిలిపించి మందలించి, పెళ్లి చేసెయ్యమనీ వ్రాశాడట. వాళ్ల నాన్న వీడిని వెంటనే ఇంటికి రప్పించటం కోసం అలా టెలిగ్రాం ఇచ్చి పిలిపించాడట! ప్రస్తుతం ఆయన వీడి పెళ్లి ప్రయత్నాలలో ఉన్నాడట. తిరిగి ఇక్కడికివెళ్ళ వద్దంటున్నాట్ట. వీడు నిరశనవ్రతం పట్టాడట. వాళ్ల నాన్న లొంగివస్తున్నాట్ట. త్వరలోనే వచ్చేస్తానని వ్రాశాడు.

మాధురి గురించి, ఆమె యోగక్షేమాల

# ప్రేమ సహాయం

విచారణ వగయిరాలకు రెండు పేజీలు. సహాయం గాడి క్షేమసమాచారాలు కోరుతూ వాడికి ఖర్చుల క్రింద ఏభై రూపాయలు పంపుతున్నట్లు వ్రాశాడు.

చిట్టచివరి వాక్యాలు—

"ఈ లోకంలో ఎవర్నీ నమ్మలేంరా మధూ! వెంకుగాడింత ద్రోహి అని కలలోకూడా ఊహించలేదు. నువ్వింక వాడివద్దకు వెళ్లవద్దు. వాడి సహాయం కోరవద్దు. ఉంటాను, విఠల్."

నా తల తిరిగిపోయింది.

"వస్తానండి!" అంటూ లేచాడు మధు మూర్తి.

నేను మాట్లాడలేదు. "మీరేం అనుకోకండి. వా డేదో ఉద్రేకంలో వ్రాశాడు. నిదానంగా నిజం వాడే తెలుసుకుంటాడు. సెలవు" అంటూ వెళ్లిపోయాడు మధు.

"అరి విఠల్‌గా! నీకిదేం పొయ్యేకాలం రా!" అనుకున్నాను.

7

ఆ తర్వాత ఒక పది రోజులపాటు నా లోకంలో నే నున్నాను. మాధురి, మధుమూర్తి, విఠల్ ఏమయ్యారో కూడా ఆలోచించలేదు. ఒక సుప్రభాతాన తలుపుమీద దడదడ శబ్దమయింది. లేచి తలుపు తీశాను. ఎదురుగా ఏడుపుమొహంతో విఠల్‌గాడు. తన్నుదా మనిపించింది. కాని, వాడి మొహం చూచి జాలేసింది.

"క్షమించరా వెంకూ!" కాళ్లమీద పడబోయాడు. ఆపాను. వాడు బోరున ఏడుస్తున్నాడు.

"ఏం జరిగిందిరా వెర్రినాగన్నా! రా కూర్చో!" తీసుకువెళ్లి కూర్చోబెట్టాను.

"కంచే చేను మేసిందిరా! అంతా దగా! మోసం!" భోరుమన్నాడు.

"సంగ తేమిటో చెప్పరా!" అన్నాను ఓదారుస్తూ.

"సహాయంగాడు నా కొంపతీశాడు. నన్ను నిలువునా ముంచాడు. మిత్రద్రోహి! వంచకుడు! విశ్వాసఘాతకుడు!" తిట్టిన తిట్టు తిట్టకుండా పావుగంట తిట్టాడు. నాకు కోపం పోయి, నవ్వు వచ్చింది.

"అసలు జరిగిం దేమిట్రా?" అన్నాను.

వాడు మాట్లాడకుండా జేబులోనుండి కవరుతీసి ఇచ్చాడు. విప్పి చదివాను.

"ఒరే బాబాయ్! నేను అర్జెంటుగా పనిమీద ఇంటికి వెళ్ళుతున్నాను. నీవు వెళ్లిన రెండోరోజే మాధురి నాన్నగారితో మాట్లాడాను. మా నాన్నగారికీ, ఆయనకూ మాంచి స్నేహముట! ఆయన్ని కలుసుకునేవరకూ నాకు తెలియనే లేదు.

# జవాబులు

( 23 వ పేజీ తరువాయి)

తున్నాడు. అందుకనే బంధుత్వంకంటె స్నేహం గొప్పది; నా దృష్టిలో.

## డి. లలిత, కొడాలి

"ఎక్కువమంది వనితలు మీరు దగ్గరఉంటే ఆ పూలుకోసే యిచ్చేదాన్ని, ఈ పూలుకోసి యిచ్చే దాన్ని అని వ్రాస్తారుకదా? మీకు పూలంటే యిష్టమని వారికి ఎలా తెలుసు?" — పూల పరిమళమూ, పూల సొయగమూ ఎవరి హృదయాన్ని స్పృశించవు గనక!

## వి. ఎస్. కన్య, తల్లంపాడు

"ఈరోజుల్లో పురుషులు, ఉద్యోగాల్లో ఉంటూ ఒంటరిగా జీవిస్తున్న స్త్రీలను మహా చులకనగా చూస్తున్నారు" — సామాన్యస్త్రీ గమ్యము గృహముగాని ఉద్యోగం కాదు గనుక! సమానహక్కులు అనుపేరిట కొన్ని సామ్యవాద దేశాలు స్త్రీలను నూతనశకం బానిసలుగా చేస్తూ, స్త్రీజాతికి తరతరాలుగా వస్తున్న సహజ గౌరవాన్ని మట్టిలోకి లాగుతున్నాయి.

## ఎస్. మంగతాయి, విశాఖపట్నం

"నేను చాలా రోజులనుంచి రామకోటి వ్రాస్తున్నాను. ఇప్పటికి 34 లక్షలు వ్రాశాను. కోటిపూర్తి చేయగలనో లేదో అనుకుంటున్నాను" — కనీసం అరకోటి అయినా చేయగలరు. ఉబుసుపోకకు మాట్లాడటంకంటె అది ఎంతో మంచి పని.

## ఎస్. సుగుణశీల, సీతారామపురం

"మాలతీ చందూర్ అని మీపేరు వినగానే ఊహాలోకంలోనే మీరూపం చిత్రించుకోవాలా, లేక మిమ్మల్ని ఎప్పుడైనా చూస్తానంటారా?" — ఊహాలోకమే రాజబాట. ★

కార్యాలు నిరాటంకంగా నెరవేరుతవి.

## మకరం

**(ఉ. షా. 2,3,4 పా., శ్రవ, ధని 1, 2పా.)**

పరిస్థితులు అనుకూలించి తలచిన పనులు సక్రమంగా నెరవేరుతవి. మీ శక్తి సామర్థ్యముల గుర్తించి మీ ఆశయములకు, అభివృద్ధికి తోడ్పడు స్నేహం లభిస్తుంది. ప్రయాణ మూలక కార్యసిద్ధి, గౌరవ ధనలాభములు సమకూరుతవి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సూచన లగుపిస్తవి. వెంటనే ఫలితం అందక పోవచ్చు. అనారోగ్యములు, ఆర్థిక ఇబ్బందులు తొలగి కుటుంబంలో శుభసంతోషాలు లభిస్తవి. ఇతరులను నమ్మి, ముందుగా మీ ధనాన్ని చేతికి

# వారఫలాలు

( 35 వ పేజీ తరువాయి)

అందివ్వకండి.

## కుంభం

**(ధని 3,4 పా., శత, పూ. భా. 1, 2, 3 పా.)**

సాధ్యమైనంతవరకు ఇతరుల వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవద్దు. సంబంధం లేక పోయినా, మీమీదికి లేనిపోని నిందలు, నిష్ఠురములు వస్తుంటవి. ఓర్పు మిగుల అవసరం. మీ తొందరపాటువలన వృత్తికి సంబంధించిన పనులలో పొరపాట్లు వస్తవి. జాగ్రత, నిదానం అవసరం. ధనాదాయ మార్గాలలో మీ ప్రయత్నం అనుకూలిస్తుంది. సౌకర్యములకొరకు విలువగల వస్తువులు కొంటారు. కుటుంబంలో శుభసంతోష కార్యాలు నెరవేరుతవి.

## మీనం (పూ. భా. 4 పా., ఉ. భా., రేవతి.)

అన్నివిధాలా జాగ్రత చూపవలసిన సమయం. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుట ముఖ్యం. వ్యవహారములలో కలహ కారణాలు కనపిస్తవి. ఏ సందర్భంగానూ మీ విగ్రహశక్తిని కోల్పోకూడదు. క్రమంగా అన్ని వ్యవహారాలు అనుకూలంగా కలిసి వస్తవి. ఉద్యోగంలో ఎప్పటికప్పుడు బదిలీ కాగల సూచనలగుపిస్తూ సమసిపోతుంటవి. వ్యాపారంలో ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో కొంత ధనాన్ని వినియోగింపవలసి వస్తుంది. తగిన ప్రయోజనం పొందగలుగుతారు. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది అవసరములు తీరుతవి. కుటుంబంలో ని ఆరోగ్యం అంత బాగుండదు. ★

# ఉత్తరాలు

( 2 వ పేజీ తరువాయి)

దించబడిన గ్రామం. ఈ కొండల మధ్యనే గుళ్ళు, గోపురాలు నిర్మించబడ్డాయి. ఈ నాలుగు కొండలు ఒకదానికి ఒకటి దగ్గరగానే ఉండి అసలు ఇక్కడ గ్రామమున్నట్లుగనే అగుపించదు.

కొండకొండకు మట్టికోట ఉంది. ఇది కనీసం కొండకు సగం ఎత్తువరకైన ఉంటుంది. ఈ కోటకు మూడు సింహద్వారాలు ఉండేవి. ఇప్పుడు ఇవి శిథిలమైనప్పటికి ఈ ద్వారాలగుండ తప్ప వేరే దారిలేదు. కోటచుట్టూ కొండకు కొండకు నేలబొయారం (రాతితో కట్టబడిన సొరంగ మార్గం) ఉంది. ఈ గ్రామం ప్రక్కగా రెండు వాగులు ప్రవహిస్తున్నాయి. కొండపై ఎక్కి చూస్తే నిజంగా ప్రకృతి సౌందర్యం అంతా ఇక్కడే ఉందా అనిపిస్తుంది.

నగనూరు అనే పేరు నాలుగు కొండలచే (నగ అంటే కొండ) ఆవరించబడ్డది కనుక వచ్చిందని కొందరంటారు.

మా ఊరిని గూర్చి ప్రచురించినందుకు నా ధన్యవాదాలు.

—ఎ. నరసింహరావు
(నగునూరు)

• • •

'మన తెలుగు తల్లి' శీర్షికలో "వెలుగునీడల వివేకానికి ఒరపిడిగల్లు— పానగల్లు" వ్యాసం చాలా బాగుంది. ఫోటోలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి.

—కుమారి జ్వాల
(నల్లగొండ)

• • •

అన్నిరకాల రచనలతోనూ హాయి గొల్పుతున్న ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో కె. రామలక్ష్మిగారి రచనలు చాలా బావుంటున్నాయి. ముఖ్యంగా "చిన్నపిల్లలుంటే ఇంట్లో జాగ్రత్త" అనే వ్యాసం ఎంతో బావుంది. "నేనదృష్టవంతురాల్ని..." అన్న వ్యాసంలో నిజాన్ని రంగరించి పోశారేమో. ఈ వ్యాసం చదివిన నా స్నేహితులందరూ "ఇంటింటా ఉండేదే ఈ విషయం" అనేలా చేసింది.

'మనం మిగిలేం' నవల చాలా రసవత్తరంగా ఉంది.

—శ్రీమతి మణిమూర్తి
(లక్నో)

## శాంతినికేతన్

'శాంతినికేతన్' సీరియల్ చదివాను. కోడూరి కౌసల్యాదేవిగారి రచన విమర్శించేంత అర్హత లేకపోయినా, నాకు తోచిన నాలుగు ముక్కలూ వ్రాస్తున్నాను.

రచయిత్రిగారు ఈ సీరియల్‌ను ఇన్ని మలుపులు త్రిప్పకుండా ఉంటే బాగుండేదేమో? ఇన్ని మలుపులు త్రిప్పటంతో కథ విసుగెత్తించింది. శాంతి అంత తెలివైనదైనా, అంత పరమ మూర్ఖురాలు ఇంకొర్తి లేదనిపించింది.

అదీగాక రచనను ముగిస్తూ రచనలో ఉన్న కొన్ని ముఖ్యపాత్రలను విస్మరించటం ఆశ్చర్యకరమైన విషయం. చివరకు శాంతి, రాజాల వివాహం జరిపించటం బాగానే ఉంది. కాని నిజానికి జయే గనుక అడ్డురాకపోతే శాంతి, రాజాల వివాహం ఎప్పుడో జరిగి ఉండేది.

జయ, రాజాను చేసుకునేందుకు ప్రయత్నించి కూడ; చెప్పుడు మాటలతో ఆ ప్రయత్నం విరమించుకుంది. రాజా అవమానంతో వెళ్ళిపోతాడు. ఆ సంఘటనతో చక్కబడుతూన్న శాంతి జీవితం మరికొన్ని మలుపులు త్రిప్పబడింది. కాని చివరకు శాంతి, రాజాల వివాహ సందర్భంలో జయచేత రాజాను నిందించినందుకు పశ్చాత్తాపపడేట్లు చేసి, జయ వివాహంకూడ డాక్టర్ రమేష్‌తో చేయిస్తే కథ ఇంకా చాలా అందంగా ఉండేదని నా అభిప్రాయం.

నా మనస్సులో ఉన్న ఉద్దేశాన్ని విమర్శగా భావించక, సహృదయంతో స్వీకరిస్తారని ఆశిస్తున్నాను.

—జయలక్ష్మి
(ఇల్లెందు)

• • •

మీరు సీరియల్సుకు ప్రక్కనే 'మన తెలుగు తల్లి' ప్రచురిస్తున్నారు. ఆవిధముగా వేయుట వలన నావంటివారికి బాధగా ఉన్నది. సీరియల్సు చింపిన 'మన తెలుగు తల్లి' పోతుంది. 'మన తెలుగు తల్లి' చింపిన సీరియల్ కథ ఒకపేజీ పోతుంది. లేకపోతే రెండు ప్రభలు కొనవలసిన అవసరం వస్తున్నది. కనుక నాయందు దయవుంచి సీరియల్సుకు కలిపి 'మన తెలుగు తల్లి' ప్రచురించరాదని నా విన్నపము.

—విజయలక్ష్మి
(మంటపాం)

• • •

10—7—63 వ తేది సంచికలో శ్రీ ఆదివిష్ణుగారు వ్రాసిన 'యాత్రికుడు' కథ చదివేను. రామనాథంగారి జీవితచిత్రీకరణ చాలా వాస్తవికంగా ఉంది. ఒక చిన్న నవలకు సరిపోవు కథావస్తువును తీసుకొని ఒక చక్కని కథగా సృష్టించిన శ్రీ ఆదివిష్ణుగారు మిక్కిలి అభినందనీయులు.

—ఎ. ఎస్. రావు
(అసన్‌సోల్)

★

### మీకు తెలుసా ?

## జవాబులు

1 'జ్యూయల్స్' కఠినమైనవి; గడియారం అరిగిపోకుండా కాపాడుతవి.

2. స్టాక్‌టన్, డార్లింగ్‌టన్‌ల మధ్య.

3. డ్రెజ్‌డెన్, మైసన్.

4. కెలేబ్రియా.

5 జాన్‌కాల్బట్; 1497 లో.

6 థాయిలాండు.

7. ఆఫ్రికాన్స్.

8. కుక్ జలసంధి.

★

---

ఆయన నాకు చాలా మర్యాద జేశారు. ఎంతో ప్రేమ, అభిమానం చూపారు. నా అభిప్రాయం— అంటే మాధురి పెళ్ళి విషయం చెప్పాను. ఆయన ఎగిరి గంతేశాడు. 'నువ్వు మా గోపాలం కొడుకువి! నీకు మా అమ్మాయి నివ్వటాని కేమోయ్! మీ నాన్నతో మాట్లాడి వెంటనే అన్ని ఏర్పాట్లూ చేద్దాం?' అన్నాడు. ఆ రోజే మా నాన్నకు టెలిగ్రాం ఇచ్చాం. ఆయన రావటం, అన్నీ మాట్లాడుకోవటం, లగ్నం స్థిరపరుచుకోవటం అంతా కలలా జరిగిపోయింది. నువ్వు లేనందుకు చాలా విచారించాం నాన్నా, నేనూ. వచ్చే గురువారమే నాకూ, మాధురికీ వివాహం నిశ్చయమైంది. నేను అందుకనే ఇంటికి వెళుతున్నాను. నువ్వు వెంటనే బయలుదేరి మా ఊరు వచ్చేయ్.

ఈ నా ప్రేమ ఫలించటానికి ఎంతో సహాయం చేసిన నీకు జీవితాంతం కృతజ్ఞుడిని. మీ వెంకుకి కూడా. ఆయన్నికూడా మా ఊరు తీసుకురా.

ఆయన చాలా మంచివాడు. ఆయన్ను అపార్థం చేసుకోకు. ఉంటాను.

నీ
మధు."

ఆ ఉత్తరం చదివేసరికి నాకు ఎందుకో పెద్దగా నవ్వు వచ్చింది. ఆపుకోలేక నవ్వేశాను.

"పారిపో, లోకమే మోసమూ, లేదులే నీకిట మోక్షమూ!" పాడుకుంటూ వెళ్ళుతున్నాడు విఠల్. నాకు జాలేసింది.

"ఒరేయ్ విఠల్!" అంటూ వెంబడించాను.

★